అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 ఆగష్టు 2024 పేజీలు : 04

ప్రతి పని నాణ్యతగా, నిర్ధిష్ట గడువులోగా జరగాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోపే 20.40 కోట్లు నిధులు
- గత ఐదేళ్లలో గ్రామాలకు నిధులు లేక అధ్వాన్నస్థితికి చేరుకున్నాయి..
- పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఉపాధి హామీ పథకం కింద అన్ని మండలాలకు నిధులు

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

నియోజకవర్గంలో జరిగే ప్రతి పని నాణ్యతగా ఉండాలని, అలాగే నిర్ధిష్ట గడువులోగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద సిసి రోడ్ల నిర్మాణానికి మండలాల వారిగా నిధులు విడుదలైనట్టు సునీత వివరించారు. ఇందులో ఆత్మకూరుకు 2.50 కోట్లు, అనంతపురం రూరల్‌కి 5 కోట్ల, 10 లక్షలు, రాప్తాడుకు 2 కోట్లు, కనగానపల్లికి 3 కోట్లు, రామగిరికి 3 కోట్లు, చెన్నేకొత్తపల్లికి 3 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. అలాగే రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో 1.80 కోట్లు అదనంగా నిధులు మంజూరైనట్లు వివరించారు. మొత్తం 20 కోట్ల, 40 లక్షలతో వచ్చేనెల నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఎక్కడెక్కడ అవసరం ఉందన్నది గుర్తించామని సునీత వివరించారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో రోడ్ల సమస్య తీరే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని, కనీసం నిధులు క ఏటాయించకుండా పాలన సాగించారని సునీత విమర్శలు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ఉపాధిహామీ పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంతేకాకుండా నిర్ణీత కాల వ్యవధిలోనే పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని ఆమె స్పష్టం చేశారు.

ఇటీవల ఏటీఎం కేంద్రంలో దొంగతనాలకు పాల్పడిన

అంతరాష్ట్ర హర్యానా దొంగల ముఠా పట్టివేత

- ఒక లారీ, చోరీ పరికరాలు, 5 ఫోన్లు, రూ.2లక్షలు స్వాధీనం
- పరారీలో ఉన్న ముఠా సభ్యుల కోసం పోలీసు బృందాల గాలింపు
- మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

స్వాధీనం చేసుకున్న లారీ

చోరీలకు పాల్పడే వస్తువులను చూపుతున్న పోలీసులు

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఇటీవల నాలుగు చోట్ల ఏటిఎం కేంద్రాలలో చోరీలు జరిగాయి. ఈ నేపథ్యంలో జిల్లా గత ఎస్పీ కెవి.మురళీకృష్ణ, నూతన జిల్లా ఎస్పీ పి.జగదీష్ వీటిని ఛేదించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ క్రమంలో డిఎస్పీ టివివిప్రతాప్ ఆధ్వర్యంలో సిఐలు ఇస్మాయిల్, ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్, శివరాముడు, షేక్ జాకీర్, కనుమూరి సాయినాథ్, ఎస్సైలు నాగమధు, గౌస్‌బాషా, రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు శివయ్య, మల్లికార్జున, నాగరాజు, కానిస్టేబుళ్లు రంజిత్, దాస్, ఆసిఫ్, ప్రసాద్, అనిల్, ఫరూక్, బాలు, ఓబుళేసు, వెంకటరమణలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈ ముఠాల కోసం గాలించి పట్టుకున్నట్లు ఎస్పీ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ క్రమంలో పక్కా రాబడిన సమాచారంతో ఐదుగురు ముఠా సభ్యులు హర్యానా రాష్ట్రం, సుహా జిల్లా, అలీమియా గ్రామానికి చెందిన రాబిన్ (21), షాకీర్ (40), ఘసేరా గ్రామానికి చెందిన సలీం (30), రోజ్‌కామియో గ్రామానికి చెందిన హుక్మాఖాన్ (32)తోపాటు రాజస్తాన్ భరత్‌పుర జిల్లా ఆల్‌గని గ్రామానికి చెందిన మజీద్ (35)లను అరెస్టు చేయగా, బృందంలోని వాసీం, సద్దాం, టౌసిఫ్, రాహుల్, హర్షద్, వారీష్, అతావుల్లాలు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి లారీ, చోరీలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, 5 సెల్ ఫోన్లు, రూ.2 లక్షల నగదు, మూడు ఇనుపరాడ్లు, బాకు, కారం పొడి ప్యాకెట్, శానిటైజర్ స్ప్రే బాటిల్, పెయింట్‌స్ప్రేలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో పాల్గొన్న నాలగ్వ పట్టణ ఇన్స్‌పెక్టర్ కె.సాయినాథ్, సిసిఎస్ సిఐ ఇస్మాయిల్ బృందాన్ని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు అభినందించారు.

ఈ క్రమంలో డిఎస్పీ టివివి ప్రతాప్ ఆధ్వర్యంలో సిఐలు సాయినాథ్, ప్రతాప్‌రెడ్డి, ఇస్మాయిల్, శ్రీధర్, శివరాముడు, షేక్ జాకీర్, ఎస్సైలు నాగమధు, గౌస్‌బాషా, రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు శివయ్య, మల్లికార్జున, నాగరాజు, కానిస్టేబుళ్లు రంజిత్, దాస్, ఆసిఫ్, ప్రసాద్, అనిల్, ఫరూక్, బాలు, ఓబులేసు, వెంకటరమణల సేవలను ప్రశంసించారు.

వెన్నపూస రవీందర్‌రెడ్డికి వైసీపీ తరపున రాష్ట్రస్థాయి పదవి

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్రపట అధ్యక్షులుగా అనంతపురం మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నియమించారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ తరుపున పోరాడేతత్వం ఉన్న రవీందర్‌రెడ్డికి ఈ పదవి అప్పగించడం విశేషం. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరపున రాప్తాడు జడ్పిటిసిగా గెలుపొందిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అప్పట్లో కాంగ్రెస్ తరపున జిల్లా పరిషత్‌లో వివిధ సమస్యలపై గట్టిగా మాట్లాడి పార్టీ తరుపున మంచి పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎ మ్మెల్సీ, మాజీ రాష్ట్ర ఎన్జీవో నేత వెన్నపూస గోపాల్‌రెడ్డి కుమారుడైన

వెన్నపూస రవీందర్‌రెడ్డి

రవీంద్రారెడ్డి తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడ్డాడు. రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల స్థానానికి వైసీపీ తరపున రవీంద్రరెడ్డి పోటీ చేసి టిడిపి అభ్యర్థి చేతిలో గతంలో ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న నేపథ్యంలో పలు నియామకాలను పార్టీ తరపున వైసీపీ చేపట్టడం అందులో భాగంగా వెన్నపూస రవీంద్రారెడ్డికి వైసీపీ పంచాయితీ రాజ్ రాష్ట్ర విభాగం అధ్యక్షునిగా నియమించారు. ఈ నియామకం పట్ల వెన్నపూస రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు త ఎలియజేశారు. పంచాయితీ రాజ్ విభాగపు పటిష్టత కోసం, పార్టీ అభివృద్ధి కొరకు వైఎస్ఆర్‌సిపి పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను కలుపుకుంటూ అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్నినిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఆయన వెల్లడించారు.

బదిలీపై వెళుతున్న అదనపు ఎస్పి, డిఎస్పిలకు ఆత్మీయ వీడ్కోలు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి వి.రత్న

అదనపు ఎస్పి ఎన్.విష్ణును సన్మానిస్తున్న దృశ్యం

పుట్టపర్తి,ఆ గస్టు 24, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా నుండి బదిలీపై వెళుతున్న అదనపు ఎస్పి, డిఎస్‌పిలకు శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా వీడ్కోలు పలికారు.

శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పిగా పనిచేస్తున్న ఎన్.విష్ణు, పుట్టపర్తి , కదిరి, పెనుకొండ, హిందూపురం డిఎస్‌పిలు శ్రీలత, వాసుదేవన్ బదిలీపై వెళుతుండడంతో శనివారం సాయంత్రం జిల్లా ఎస్పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంకు జిల్లా ఎస్పి వి.రత్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి వి.రత్న మాట్లాడుతూ విధి నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఎన్నికల సమయంలో వీరు సమర్థవంతంగా విధులు నిర్వహించినందునే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతుగా ఎన్నిలక ప్రక్రియ పూర్తి చేయగలిగామని, భవిష్యత్తులో వీరు బాగా పని చేసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్పితోకూడా తాను కొద్దికాలం కలసి పని చేశానని, సమర్థవంతమైన అధికారిగా కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు అదనపు ఎస్పి ఎన్.విష్ణు, డిఎస్‌పిలు ఆర్ల శ్రీనివాసులు, శ్రీలత, దిశా, పుట్టపర్తి ఇన్‌చార్జ్ డిఎస్‌పి శ్రీనివాస రావు, వాసుదేవన్, శ్రీనివాసులు, ఎఆర్‌డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సూరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐలు చంద్రశేఖర్,వలి, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొని, వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

జిల్లాలో ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

- టమోటా రైతులకు ప్రాసెస్ యూనిట్స్ ఏర్పాటుకు కృషి చేయండి - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జిల్లాలో ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రైమరీ సెక్టర్ అయిన వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పంట నమోదు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. కౌలు రైతు కార్డుల జారీ ప్రక్రియలో అలసత్వం వహించకుండా నిర్దేశిత కాలంలోనే పూర్తి చేయాలని, అలాగే జిల్లాలో టమోటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం తరుపున వారికి అందాల్సిన సహాయ సహకారాలు అందేవిధంగా వారికి సహకరించాలని గిట్టుబాటు ధర వచ్చేలా జిల్లా అధికారులు పరిశీలించాలన్నారు. జిల్లాలో టమోటా రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి పంపాలని ఆదేశించారు. డిమాండ్ కంటే పంట ఎక్కువ వుండడం వల్ల మార్కెట్ రేటు పనతమైందని మార్కెట్‌యార్డు అధికారులు తెలిపారు. రైతులకు పంట మార్పిడి చేయడం, అలాగే ప్రాసెసింగ్ వెరైటీ టమోటా పంట రకాలను జిల్లాలో ప్రోత్సహించడం, టమోటా పండించే రైతులకు స్టేకింగ్ పద్ధతి అవలంబన చేయడం కోసంనప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు అందించడం వర్షాలు వచ్చినప్పుడు దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం కింద ఎన్‌డిఆర్ఎఫ్ అండ్ ఎస్‌డిఆర్ఎఫ్ పథకం కింద ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు చెల్లించడం, ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు వాతావరణ బీమా కల్పించడం, మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడి సెంటర్లకు, రైతుబజార్లకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన అధికారులు బిఎంవి నరసింహారావు, ఎడి మార్కెటింగ్ సత్యనారాయణచౌదరి, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందించే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సత్వర పరిష్కారంచూపాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కార్యక్రమంకు వచ్చే వినతులు ఆయా సంబంధి శాఖల హెచ్‌ఓడిలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగాకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 1218 అర్జీలు రాగా, అందులో 679 వినతులు 50%కుపైగా రెవెన్యూకు సంబంధించినవే ఉన్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, కోర్టు కేసులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎక్కడా పైప్‌లైన్‌లు లీకేజీలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు.

అతిసార నివారణకుచర్యలు తీసుకోండి

వైద్యఆరోగ్య, పంచాయతీ, రెవెన్యూ శాఖలకుచెందిన సిబ్బంది అన్నిశాఖల సమన్వయంతో ప్రజలకు అతిసారపై అవగాహనకల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు వైద్యసిబ్బందిఆయా గ్రామాలలో ప్రతిఇంటిని సందర్శించాలని, ప్రజలు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని ప్రజలకు అవగాహనకార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలోసంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన వన పంటల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు రెవెన్యూ, ఉద్యానవన, మార్కెటిగ్ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాటాల్డఉతూ, శ్రీసత్యసాయి జిల్లాలో టమోట, మామిడి, వక్క పంటలను అభివృద్ధి చోదక వాహనాలుగా ఎంపిక చేయడం జరిగిందని, అధిక దిగుబడి నాణ్యత కలిగిన ఎటువంటి తెగుళ్ళు, చీడపీడలు బారిన పడకుండా రక్షించుకుంటూ టిష్యు కల్చర్ మొక్కలను ఎంపిక చేసి సాగును ప్రోత్సహించడం, సమగ్రసస్యరక్షణ, పోషణ యాజమాన్య, ఉప ఉత్పత్తులు మొదలగు అంశాలపై రైతులకు శిక్షణ కల్పించడం, ఉద్యాన ఉత్పత్తులను ఒక చోట చేర్చి వాటి గ్రేడింగ్, స్టార్టింగ్ మొదలగు పనుల కోసం కలెక్టర్ సెంటర్ ప్యాక్ హౌస్‌ల నిర్మాణాలు, ఉద్యాన ఉత్పత్తులను అమ్మడం, ఎగుమతులు చేయడం కొరకు జిఆల్ల మార్కట్ యార్డు నిర్మాణం చేపట్టడం, ఎఫ్‌పిఓల ఏర్పాటు, వాటి బలోపేతం మొదలగు అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందన్నారు. జిల్లాలోనిఒ 32 మండలాల్లో మామిడి సాగు అవుతున్నప్పటికీ జిల్లాలో అధిక విస్తీర్ణంలో మామిడిపుట్టినిల్లుగా ఉన్న బుక్కపట్నం మండలం నందు ఒక మామిడిమార్కెట్ యార్డు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, మండల ఉద్యాన అధికారి నవీన్‌కుమార్, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నా రు.

జుంజురాంపల్లి ఇసుక స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్

ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ నారాయణ్‌శర్మ

రాయదుర్గం రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని జుంజురాంపల్లి గ్రామం వద్ద ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను శనివారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ నారాయణ్‌శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక స్టాక్ పాయింట్ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి పోలీస్ అధికారులను నియమించాలని ఆదేశించారు. 24గంటలు ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. ఇసుక పంపిణీకి సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. స్టాక్ పాయింట్ వద్ద వాహనాలు ఎలాంటి క్యూ లేకుండా ఎప్పటికప్పుడు ఇసుక లోడ్‌చేసి పంపించాలన్నారు. ఏ రోజు ఇసుక కావాలని ఆర్డర్స్ బుక్ అవుతాయో ఆ రోజు లోడ్స్ డిస్పాచ్ అయ్యేలాగ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ఇసుకను అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇసుక స్టాక్ నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. స్టాక్ పాయింట్ వద్ద ఎంత ఇసుక నిల్వ ఉంది, ప్రతి రోజు ఎన్ని లోడ్‌లను పంపిస్తున్నారు తదితర వివరాలను ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, మైన్స్ డిడి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యాం ఎత్తు పెంచి రికార్డుల్లో ఎందుకు చూపడంలేదు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు, ఆగస్టు 24 ప్రభాతవార్త

తుంగభద్ర డ్యాం ఎత్తు పెంచి అధికారులు రికార్డుల్లో ఎందుకు చూపలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ ప్రశ్నించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడారు. తుంగభద్ర డ్యాం 1633 అడుగుల ఎత్తుతో 105 టిఎంసిల నీటి సామర్థ్యంతో వుండేదన్నారు. అయితే అధికారులు సిడబ్ల్యుసి అనుమతులతో డ్యాంను 1634 అడుగులకు పెంచినట్లు సమాచారం వుందన్నారు. దీంతో 105 టిఎంసిల సామర్థ్యం 125 టిఎంసిలకు చేరిందన్నారు. ఎత్తు పెంచి వివరాలు వెల్లడించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పెరిగిన 20 టిఎంసిల నీటి సామర్థ్యాన్ని రహస్యంగా అమ్ముకుంటున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. అలాగే ఆంధ్ర, కర్ణాటక వాటా ఎంతో తేల్చాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి వాస్తవాలు వెల్లడించాలని కోరారు. అలాగే స్మార్ట్ మీటర్ల టెండర్లు దక్కించుకున్న ఆదాని కంపెనీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రామురాయల్, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 24-08-2024 PM 10:13 Page 1

అంజనీ పుత్రుడా వీరాంజినేయ...

- ఆంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు...
- స్వామిరిని దర్శించుకున్న కర్ణాటక కంప్లి మాజీ ఎమ్మెల్యే

స్వామివారిని దర్శించుకుంటున్న కర్ణాటక రాష్ట్రం కంప్లి మాజీ ఎమ్మెల్యే సురేష్‌బాబు

డి.హీరేహాళ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

అంజనీ పుత్రుడి నామస్మరణం మారు మోగింది. శ్రావణ మాసం మూడవ శనివారం కావడంతో భక్తులు స్వామివారి నామస్మరణంతో మొక్కులు తీర్చుకున్నారు. డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజినేయస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న మూడూ ఆంజినేయస్వామిల దర్శనంలో భాగంగా భక్తులు మురడి ఆంజినేయస్వామిని దర్శించుకొని అనంతరం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామిని దర్శించుకుని, గుంతకల్లు సమీపంలోని కసాపురం ఆంజినేయస్వామి దర్శనం కు వెళ్లారు. మురడిలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బందోబసునత ఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రించారు. శ్రావణ శనివారం పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో భాగంగా అర్చకులు రామాంజినేయులు బృందం వేకువజామునే స్వామిరిని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామివారికి పుష్పాభిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని కంప్లి మాజీ ఎమ్మెల్యే సురేష్‌బాబు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేకు ఆలయ మాజీ ఛైర్మెన్ పద్మనాభరెడ్డి, మాజీ ఎంపిటిసి మురళి మోహన్‌రెడ్డి, బెళుగుప్ప ఈశ్వర్‌రెడ్డి, కున్నూరు మహేష్‌బాబు, గోపాల్‌రెడ్డి తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆలంకరణ తదితర పూజా కార్యక్రమాలు ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. అలాగే మురడి ఆంజినేయస్వామి వారి దర్శనం కోసం జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని పలు ప్రదేశాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.

అంజన్న దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం...

డి.హీరేహాళ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

అన్నదానం చేస్తున్న లారీ ఓనర్లు

శ్రావణమాసంలో మూడు అంజినేయస్వాములను దర్శంచుకోవడానికి వచ్చిన భక్తులకు బళ్లారి లారీ థర్మల్ నందు గల లారీ ఓనర్లు, ఆటో మొబైల్స్ షాపుల యజమానులు శనివారం డి.హీరేహాళ్ మండలంలోని మురడి, బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామి దేవస్థానాలకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసంలో ఎక్కడి నుండో స్వామివార్లను దర్శించుకోవడానికి భక్తులు వస్తుంటారని, వారందరికి మా తరుపున అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దాదాపు 8సంవత్సరాల నుండి శ్రావణమాసం మూడవ శనివారం నాడు డి.హీరేహాళ్ మండలంలోని హీర్ధేహాళ్ గ్రామ సమీపంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ప్రతాప్, సుదీర్ సాయి, ప్రసాద్, లోకేష్, దిలీప్, ఓంకార్, నాగిరెడ్డి, ధను తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య...

డి.హీరేహాళ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

ఆత్మహత్య చేసుకున్న రాజు

వండల పరిధిలోని దొడగట్ట గ్రామానికి చెందిన రాజు(18)అనే యువకుడు శనివారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు దొడగట్ట గ్రామానికి చెందిన రాజు అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడని, శుక్రవారం ఓబులవారి పల్లి నుండి ఐటిఐ పరీక్ష ఉండడంతో దానిని రాయడానికి తన సొంత గ్రామానికి వచ్చాడన్నారు. శనివారం ఉదయం 8గంటల సమయంలో తల్లిదండ్రులు ఇద్దరు పనికి వెళ్లడంతో ఇంట్లో ఒక్కడే ఉండి చీరతో హుక్కికి ఉరి వేసుకొన్నాడని, బయటి నుండి వచ్చిన మృతుడి తండ్రి గమనించి, చుట్టు పక్కల వారి సహాయంతో హుటాహుటిన కణేకల్లులోని ఆర్డీటి ఆసుపత్రికి తరలించగా డాక్టరున్ల పరీక్షించి అప్పటికే మృతి చెందాడని చెప్పారన్నారు. అనంతరం మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు

డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్ ఆవరణంను పరిశీలించిన డిఎస్పీ...

డి.హీరేహాళ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్ ఆవరణాన్ని శనివారం కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ డి.హీరేహాళ్ మండల కేంద్రంలో నేషనల్ హైవే ఎక్స్టెన్షన్‌లో భాగంగా పోలీస్ క్వార్టర్స్ మరియు పోలీస్‌స్టేషన్‌లలో కొంత భాగం హైవే రోడ్‌కు కట్‌అవుతుందన్నారు. కావున ఈ స్థలాన్ని పరిశీలించి, పోలీస్ స్టేషన్ కొరకు స్థలం ఏర్పాటు గురించి మండల రెవెన్యూ అధికారులను కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ రవిబాబు...

గ్రామాలలో విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోండి-డాక్టర్ రాజేష్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 24 ప్రభాతవార్త,

గ్రామాలలో విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రాజేష్‌కుమార్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండలంలోని అన్ని పంఛాయితీల సిబ్బంది, యంయల్‌హెచ్‌పిలు, ఎయన్‌యంలు, అశావర్కర్‌లతో సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో విషజ్వరాలు ప్రజలకుండా బ్లీచింగ్ చెల్లి మురుగునీరు నిలిచినచోట అబెడ్ ద్రావణంచల్లాలని తెలిపారు. ఇదివరకే అధికవర్షాలకు ఎక్కడకక్కడే వర్షపునీరు నిలిచి దోమలు ప్రబలుతున్నాయని వాటి నివారణకు చేపట్టాల్సిన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.

కేటిఎస్‌లో వన మహోత్సవం...

చెట్లను నాటుతున్న విద్యార్థులు

రాయదుర్గం రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల వృక్షశాస్త్రం మరియు కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల ప్రాంగణంలో గత సంవత్సరం ప్రారంభించబడిన వృక్షశాస్త్ర విభాగం కొత్త గార్డెన్‌ను మనమందరం కలిసి అభివృద్ధి చేయాలని, ప్రతి ఒక్కరూ గార్డెన్‌కు అవసరమైన మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం వృక్షశాస్త్ర శాస్త్ర అధ్యాపకులు విజయ్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల చేత చీమ చింత, కానుగ, రావి, గులాబి మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గార్డెన్‌లోని పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించి గార్డెన్ అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, దొడ్డ నాగప్ప, అధ్యాపకులు పరిషా, బాలా నరసింహులు, బాబు, దేవదాసు, పాలరాజు, నాగమణి, వినోద్, పాండురంగ, లీలావతి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, ఎన్సీసి క్యాడెట్లు పాల్గొన్నారు.

అధికారులతో నోడల్ ఆఫీసర్ ప్రత్యేక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మండల నోడల్ ఆఫీసర్ మద్దిలేటి

కంబదూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని సచివాలయ పరిధిలో సెప్టెంబర్ 1వ తేది పెన్షన్ పంపిణీ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని మండల నోడల్ ఆఫీసర్ మద్దిలేటి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం సచివాలయ సిబ ంది, ఎన్‌ఆర్‌జిఎస్, ఐసిడిఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉపాధిహామీ పనులతోపాటు గ్రామ సభలో అందజేసిన సిఫారసుల ప్రకారం ప్రణాళికలు సిద్ధం చేసి వేగవంతంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. వీటితోపాటు పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ నిర్మాణాలను కూడా లబ్దిదారులు పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆంజినేయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

-రాష్ట్ర మంత్రి సవితమ్మకు సీనియర్ జర్నలిస్టుల వినతిపత్రం-సానుకూలంగా స్పందించిన మంత్రి-ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ

వెటరన్ జర్నలిస్టుల పెన్షన్ పథకంపై రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి.సవితమ్మతో చర్చిస్తున్న సీనియర్ జర్నలిస్టులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో వెటరన్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రధానంగా పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని,అరోగ్య చికిత్సల కోసం జిల్లా కేంద్రాలలో గృహసౌకర్యం,అత్యవసర చికిత్సల కోసం నగరాలకు వెళ్ళేందుకు స్టేట్ బస్సుపాసులు మంజూరు లాంటి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి. సవితమ్మకు వెటరన్ జర్నలిస్టుల ఉమ్మడి జిల్లాల సంఘం అధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. శనివారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలోని వెటరన్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు బాబ్‌జాన్, ప్రధాన కార్యదర్శి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కళ్యాణదుర్గం లింగప్రసాద్, కోశాధికారి బావిశెట్టిల అధ్వర్యంలో పెనుగొండలోని మంత్రి స్వగృహంలో కలుసుకుని వెటరన్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ పత్రికా రంగంలో సుదీర్ఘకాలం పనిచేసిన వెటరన్ జర్నలిస్టుల సమస్యలు న్యాయమైనవని, ఇతర రాష్ట్రాల్లోల్లాగా పెన్షన్ సౌకర్యంతో పాటు, రవాణా శాఖ మంత్రితో కూడా చర్చించి స్టేట్ బస్సుపాసులు, జిల్లా కేంద్రాలలో పక్కాగృహాల కోసం తనవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వెటరన్ జర్నలిస్టులు జాకబ్, అంజప్ప, మాళప్ప, నారాయణ, అనందవర్గన్, నాగరాజు, సురేంద్రనాథ్, రామస్వామి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణ అలంకరణలో శ్రీవెంకటరమణస్వామి

హిందూపురం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని మురళీకృష్ణ అలంకారంలో పేటా వెంకటరమణస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లతో పుష్పాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

డిఎస్‌పిని కలిసిన లేపాక్షి ఆలయ ఛైర్మన్

హిందూపురం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

డిఎస్‌పిని సన్మానిస్తున్న రామానందన్

హిందూపురం పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయంలో శనివారం లేపాక్షి ఆలయ ఛైర్మన్ కరణం రామానందన్ డిఎస్‌పి మహేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్‌పిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన డిఎస్‌పిని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఎఇ నారాయణస్వామి తెలిపారు. 11 కెవి లైన్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని దశరథరామయ్యకాలనీ, డిబి కాలనీ, లక్ష్మీపురం, శ్రీకంఠపురం, మోడల్‌కాలనీ, ఆబాద్‌పేట, ధరంపురం, ముక్కడిపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనందన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. న

సిఐ బోయ శేఖర్‌ను సన్మానించిన తెలుగుతమ్ముళ్లు

సిఐని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త

గోరంట్ల నూతన సిఐగా ఇటీవల బాధ్య తలు చేపట్టిన బోయ శేఖర్‌ను తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, పార్లమెం ట్ మైనార్టీ కార్యదర్శి షేక్‌అజంతుల్లాలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాం క్షలు తెలిపారు. అలాగే పుష్పగుచ్చాలు అందచేశారు. మంచి అధికారిగా పేరుపొంది గోరంట్లకు సిఐగా రావడం అభినందనీయమని వారు కొనియాడారు.

కలకత్తా డాక్టర్ మృతికి కారకులైన నింధితులను కఠినంగా శిక్షించాలి

-జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ

ధర్మవరం రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ

ఈ నెల 9వ తేదిన కలకత్తాలోని ఓ డాక్టర్‌ను అత్యాచారం, హత్య చేసి మృతికి కారకులైన నింధితులకు కఠినంగా శిక్షలు విధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ఈ కలకత్తా యొక్క ఘటన ఎంతో బాధాకరం, దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాష్ట్రంలో ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలు హింసలకు దాడులకు హత్యకు గురి కావడం జరుగుతోందని తెలిపారు. మానసిక రోగులుగా ఉంటూ, ఇటువంటి హత్యలకు పాల్పడేవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, వారికి మానసిక వైద్యాన్ని అందించాలని, లేని యెడల ఇటువంటి అత్యాచారాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని వారు తెలిపారు. మృతి చెందిన డాక్టర్‌కు నివాళులు అర్పిస్తూ, ఆ కుటుంబానికి సంతాపం తెలిపారు.

పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

పుట్టపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులుస్వీకరించే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేది సోమవారం రోజున రద్దు చేసినట్లు ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. సోమవారం శ్రీకృష్ణజన్మాష్టమిపర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవుదినం కావున ప్రజలు వ్యయ ప్రయాసాలతో జిల్లాకు రాకూడదని ఆమె విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ వేషధారణలతో ఉన్న విద్యార్థులు

బెలుగుప్ప, ఆగస్టు 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస సన్‌రైజర్స్ స్కూల్ పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల

ఉట్టి కొడుతున్న విద్యార్థులు

నుంచి వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీనివాస కరస్పాండెంట్ శ్రీ నివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుమల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీకృష్ణ చదువులతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు పాటిస్తే పిల్లలకు శుభ సూచకమని అన్నారు. అందులో భాగంగా సన్‌రైజర్స్ పాఠశాలలో సైతం ముఖ్య అతిథిగా కార్తిక్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు, ఉత్తమ అవార్డు గ్రహీత నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకర్షించే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌కు 40 బీరువాలు వితరణ

గుత్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త

అంగన్‌వాడి కేంద్రాలకు బీరువాలను అందచేస్తున్న దృశ్యం

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పలు అంగన్‌వాడి కేంద్రాలకు శనివారం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి తన సొంత ఖర్చుతో 40 బీరువాలను అందచేశారు. ప్రాజెక్ట్ పరిధిలోని గుత్తి మండల అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు సామాజిక సేవాదృక్పథంతో రెడ్‌క్రాస్ సొసైటీలో స్వచ్ఛంధంగా చేరారు. వారి సేవానిరతిని అభినందిస్తూ ఆర్డీఓ ప్రాజెక్ట్ పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల్లో శాశ్వత భవనాలు కలిగిన అంగన్‌వాడి కేంద్రాలకు ఈ బీరువాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఢిల్లీశ్వరి, సూపర్‌వైజర్ నాగేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణుని వేషదారణలో చిన్నారులు

గుత్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త

పట్టణంలోని బిసి కాలనీలో వున్న శ్రీమేధ హైస్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అలరించాయి. శ్రీకృష్ణుడు, యశోద, గోపికల వేషదారణలో బాలబాలికలు ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బషీర్, ప్రిన్సిపాల్ సల్మా, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పిఎం లైవ్ ప్రోగ్రాంను విజయవంతం చేయండి

- వెలుగు ఏపిఎం తిప్పన్న

అమరాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటల నుండి 1గంట వరకు జరిగే లైవ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏపిఎం తిప్పన్న తెలిపారు. ముఖ్యంగా వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి భారతదేశంలో అగ్రగామి ఆదాయ వనరులు కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలోపు ఆదాయం కలిగిన మహిళలకు జీవనోపాదుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాలికలకు రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు

అమరాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎస్ఐ

మండల పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఎస్ఐ జనార్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు, మహిళలపై సమాజంలో జరిగే నేరాల నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశంతో పాటు ఫోక్సో చట్టం, బాల్య వివాహం, 100 డయల్ ద్వారా ప్రభుత్వం బాలికలకు, మహిళలకు కల్పించే రక్షణను వివరించారు. ముఖ్యంగా ఎక్కడైనా గాని మహిళలకు గాని బాలికలకు గాని వేధింపులు వస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. మహిళలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అనేక కొత్త చట్టాలను తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. ఈ పాఠశాలల ప్రాంతంలో ఏమైనా సమస్యలు వున్నాయా అని విద్యార్థులను ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రామాంజినేయులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

03ATP24_03ATP24.qxd 24-08-2024 PM 10:21 Page 1

జిజిహెచ్‌కు వీధిదీపాలు అందజేత

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త

బల్బులను అందచేస్తున్న నగరమేయర్ మహమ్మద్ వసీం

అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఎంఒ డాక్టర్ గుజ్జుల హేమలతకు శనివారం నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి వీధి దీపాలు అందచేశారు. మెడికల్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, రోగుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని వీధి దీపాలను అందచేయడం జరిగిందన్నారు. ఈ వీధిదీపాలను ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆసుపత్రి అధికారులను కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్, డిప్యూటి మేయర్‌లకు ఆర్ఎంఒ హేమలత కృతజ్ఞతలు తెలిపారు. కాగా వీధిదీపాలు ఆసుపత్రి ఆవరణలోని ముఖ్యమైన ప్రదేశాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో
కృష్ణ జన్మాష్టమి వేడుకలు

వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మ వృత్తాంతం గురించి వివరించారు. హిందూ ఇతిహాసాల ప్రకారం శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారము శ్రీకృష్ణ అవరాతరము శ్రావణమాసంలో కృష్ణ పక్షంలో అష్టమి తిథినాడు శ్రీకృష్ణుడు జన్మించినప్పటికీ ఆయన ప్రజలందరికీ దేవుడైనాడు కాబట్టి మనం జన్మించే స్థలం కాకుండా మనం చేసే పనుల ద్వారా మంచి చెడు నిర్ణయించబడుతాయని పేర్కొన్నానరు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన, ఏఓ గోపాల్ ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జులు నీరజ హారతి, మండల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో
శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పూజా కార్యక్రమంలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల 9వ బ్రాంచిలో
కృష్ణాష్టమి వేడుకలు

వివిధ వేషధారణల్లో చిన్నారులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

శ్రీ చైతన్య పాఠశాల-9వ బ్రాంచిలో కృష్ణాష్టమి వేడుకలు అనంతపురం నగరంలోని స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఎజిఎం శ్రీసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాల కృష్ణుని లీలలను తెలియజేశారు. ఈ పండుగను మనం చెడుపై విజయాన్ని సాధించడం సందర్భంగా చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతి, అకాడమిక్ డ్రిక్టిక్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్‌రెడి ,డ అకాడమిక్ డీన్ గంగాధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ దీప, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ బత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మోక్షిత్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఎస్ఎస్ఎస్ మో క్షిత స్కూల్‌లో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. వివిధ వేషధారణాలతో పిల్లలు సందర్శించారు. ఇందులో యుకెజి, ఎల్‌కెజి, ఐఎస్‌టి, 2ఎన్‌డి పిల్లలు పాల్గొన్నారు. పిల్లలను కృష్ణుడు వేషధారణలు గోపికలా వేషధారణలతో పెద్దలని ఎంతో ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా పాల్గొనడం జరిగింది. స్కూల్ ప్రాంగణం అంత పండగ వాతావరణంతో కలిగి ఉంది. స్కూల్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేస్తే పిల్లలకి పండగల పట్ల తల్లిదండ్రుల పట్ల అవగాహ పెరుగుతుందని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కిష్టాష్టమి గురించి ప్రసంగించారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం

- ప్రజా చైతన్య ర్యాలీలో కమిషనర్ పిలుపు

ప్రజా ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, సిఐ

కదిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త

ప్లాస్టిక్ భూతాన్ని మన కదిరి నుంచి తరిమి వేద్దామని కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మా కదిరి-మీ కదిరి-మనకదిరి అంటూ ప్రజా చైతన్య ర్యాలీని కదిరి పట్టణంలో స్తానిక మున్సిపల్ కార్యాలయం నుంచి టవర్‌క్లాక్, కాలేజీ సర్కిల్, అంబేద్కర్ కూడలి, ఇందిరమ్మ కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, పోలీసులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే ప్రమాదం గురించి ఆయన వివరించారు. నేటి నుంచి ఈ నెల ఆఖరి వరకు 25 టీంలు ఒక టీంకు ఐదు మంది సభ్యులతో ప్రతి ఇంటికి తిరిగి ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఒకటి నుంచి పట్టణ వ్యాప్తంగా టీం సభ్యులు దాడులు నిర్వహించి అపరాధ రుసుమును విధించడంతోపాటు వారి ట్రేడ్ లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. ప్రతిరోజు 18.5 టన్నుల చెత్త డంపింగ్ యార్డుకు తరలిస్తు ండగా అందులో 6 టన్నుల ప్లాస్టిక్ వస్తోందన్నారు. వ్యాపారులకు, వినియోగ దారులకు మున్సిపల్ కమిషనర్‌గా తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించి, తమ వెంట పూర్తిగా చేతి సంచులు తీసుకెళ్లి కాయగూరలు, పండ్లు, కిరాణా సరుకులు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. 1 నుంచి విరివిగా నిర్వీరామంగా, ప్రతి రోజు దాడులు జరిపి ప్లాస్టిక్ భూతాన్ని మన కదిరి నుంచి తరిమికొట్టే వరకు దాడులు జరపుతామన్నారు. పట్టణంలో ఐదు మంది హోల్‌సేల్ డీలర్లు, 15 మంది రిటైల్ డీలర్లు ఉన్నారని, ఇప్పటికే వారిని పిలిపించి ప్లాస్టిక్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై హెచ్చరికలు జారీ చేశ్తామన్నారు. ర్యాలీలో పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి, టిడిపి కౌన్సిలర్ మహబూబ్‌బాషా, నాయకులు బావుద్దీన్, మున్సిపల్ డిఇ, సిబ్బంది సాంబశివ, పార్వతమ్మ, ఆర్ఓ పల్లవి, షఫి, శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా సైనిక సంక్షేమ అధికారి బి.తిమ్మప్ప

కదిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త

గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప

ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ డేను శనివారం పట్టణంలోని సిఆర్‌సి క్లబ్‌లో నిర్వహించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ శాఖ అధికారి బి.తిమ్మప్ప హాజరయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న దాదాపు 4,385 మంది మాజీ సైనికులు, వీర్‌నారీల సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ద్వారా ఆయా ఆర్మీ నేవీ ఏయిఫోర్స్ రికార్డులు ఆఫీసు రెజిమెంట్లు, అధికారులతో సమన్వయం చేసుకుని ఉ మ్మడి జిల్లాల కలెక్టర్లతో మాజీ సైనికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సైనికుల సేవే పరమావధిగా జిల్లా సంక్షేమశాఖ కార్యాలయం విధులు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కేంద్ర సైనిక్ బోర్డు సంక్షేమ పథకాలను తిమ్మప్ప వివరించారు. ఆరు సంవత్సరాల విరాళం అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా సైనిక్ బోర్డు సమావేశం నిర్వహించి మాజీ సైనిక సమస్యల పరిష్కారానికి సైనిక్ భవన్ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. కదిరిలో నిర్వహించిన సమావేశానికి సమస్యల పరిష్కారం కోసం దాదాపు 50 మంది మాజీ సైనికులు వీర్‌నారీలు హాజరయ్యారు. సమావేశం అనంతరం 26 మంది మాజీ సైనికులకు వీర్‌నారీలకు గుర్తింపు కార్డులను, విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ చేతులు మీదుగా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గంగన్న, శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా ఫకృద్దీన్, అమర్‌నాథ్‌లాల్, మాజీ సైనికులు వీర్‌నారీలు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాస ప్రత్యేక పూజులు



మిట్టపల్లి అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 24, ప్రభాతవార్త

మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణమాసం మూడవ శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునుంచే ఆలయాల్లో సంప్రోక్షణ అనంతరం భక్తుల కోలోహలం మొదలైంది. ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పాలపాటిదిన్నె, ఎగువ గంగిరెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయాలకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్లిఆంజనేయస్వామి దర్శనానికి తరలివెళ్లారు. శ్రావణమాసం ఎంతో పవిత్రమైన మాసం కావడంతో దేవతలకు పూజలు చేస్తే శుభాలు కలుగాతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు.

మూడు గేదెలు మృతి

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 24, ప్రభాతవార్త

క్రిమి సంహారక మందు పిచికారి చేసిన గడ్డితిని మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ గ్రామానికి చెందిన కుమ్మర రమణయ్య మూడు గేదెలు మృతి చెందాయి. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... గేదెలు పోషించుకుంటూ పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నానన్నారు. ఇదే క్రమంలో శనివారం తన నాలుగు గేదలను గ్రామ సమీపంలో మేతకు తీసుకువెళ్లాన న్నారు. కాగా మధ్యాహ్నం కావడంతో భోజనం చేసేందుకు వాటిని అక్కడే తాళ్లతో కట్టి వేసి ఇంటికి వెళ్లానన్నారు. భోంచేసి తిరిగి వచ్చేలోగా నాలుగు గేదెలు కనిపించలేదన్నారు. చుట్టూ పక్కల పొల్లాల్లో వెతికినా ఆనవాల్లు దొరకలేదన్నారు. ఇతరులను విచారిస్తుండగా ఉంట్లవారిపల్లి కొండవద్ద గేదెలు పడిపోయినట్లు తెలపడంతో అక్కడకు వెళ్లి చూడగా మూడు గేదెలు అప్పటికే మృతి చెందాయన్నారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఒక గేదెను స్థానికుల సహాయంతో బ్రతికించుకున్నాన్నాడు. మూడు గేదెలు మృతితో తన జీవనాధారం కోల్పోయానని దాదాపు రూ 2 లక్షల వరకూ నష్టపోయానని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.

మృతి చెందిన గేదె

ఆరోగ్యమే మహాభాగ్యం

- ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

- జూనియర్ కళాశాలలో సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్యశిభిరం

హోమియో మందును పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రభుత్వ హోమియో సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. అనంతపురంలోని శ్రీ సత్య సాయి బాలికల జూనియర్ కళాశాల నందు అనంతపురం ఆయూష్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం సీజనల్ వాధ్యులపై ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి 'హోమియో' వైద్యం రక్షణ కవచం అని అన్నారు. దోమ కాటుకు మలేరియా, డెంగ్యూ జ్వరాలు, చికున్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియా వంటి వ్యాధులు సంబవిస్తాయన్నారు. సీజనల్ వ్యాధుల రకాలు వాటి లక్షణాల గురించి వివరిస్తూ ముందస్తు నివారణ చర్యలపై డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు అవగాహణ కల్పించారు. అనంతరం 680 మంది విద్యార్థినీలను పరీక్షించి వారికి ఉచితంగా హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా సెక్రెటరీ ఆవుల ప్రసాద్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిఫల్ పద్మ, అద్యాపక సిబ్బంది త్రివేని, హరితా దేవి, మహబూబ్, ఆయూష్ ఫార్మాసిస్ సుధర్శన్‌రెడ్డి, సిబ్బంది శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోండి

సమ్మెలో పాల్గొన్న కార్మికులు

బుక్కరాయసముద్రం ఆగస్టు 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తి తీరుస్తున్న శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని కార్మిక సంఘం నాయకులు రాఘవేంద్రచారి సంబందిత అదికారులను కోరారు.కార్మికులు చేస్తున్న సమ్మె శనివారానికి 3వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగ కార్మిక నాయకులు రాఘవేంద్రచారి మాట్లడుతూ గత 6 నెలలనుండి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఏ మాత్రం కార్మికుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. సంబందిత బోర్డు అదికారులు,జిల్లా కలెక్టర్ గత మూడురోజులు సమ్మె చేపడుతున్న ఇంత వరకు స్పందిలేదన్నారు. అదికారులు, ప్రజాప్రతినిదులు చొరవచూపి సత్యసాయి వాటర్ ప్రాజెక్టు కు నిధులు వెంటనే విడుదల చేసి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాఘవేంద్ర చారి, దేవదాసు, లక్ష్మన్న,కిష్టప్ప, నాగరాజు,నల్లప్ప,పెద్దన్న,సాగర్, భాస్కర్, నారాయణ,వలి,సామెల్,నరేష్,విశ్వరూప,విశ్వనాథ్ తదితిరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌నగర్, గుత్తి రోడ్‌లో మాంటిస్సోరి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలో ప్రాంగణాలను రంగవల్లులు, మామిడి తోరణాలు, గోపాలుని పాదముద్రలు, వెన్నకుండలతో ప్రేపల్లెను నతలపించేలా అత్యంత శోభాయమానంగా అలంకరించారు. చిన్నారులు కృష్ణుడు, రాధ, యశోధ మొదలగు వేషధారణలలో ఆకట్టుకున్నారు. చేత వెన్నముద్ద అంటూ ముద్దు లొలికే పలకలతో ముచ్చటగొల్పారు. అనంతరం ఉట్టికొట్టేక ఆర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

సెప్టెంబర్ 2,3,4,5 తేదీల్లో అనంతపురం నగరంలో జరుగు పిడిఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను, జనరల్ కౌన్సిల్‌ను జయప్రపం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక అనంతపురం పట్టణంలో ఎస్‌కె యూనివర్సిటీ ముఖ ద్వారం ముందు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం అనంతపురం నగరంలో రాష్ట్ర క్లాసులు, జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, టౌన్ అధ్యక్షులు బండారు శంకర్, యూనివర్సిటీ నాయకులు రాఘవేంద్ర, అభి, ఆంజినేయులు మొదలైన వారు పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

నగరంలోని వికాస్‌నగర్‌లో శ్రీరామకృష్ణ విద్యాలయంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ గోపికమ్మ, కృష్ణుల వేషాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెర్ కె.సునీత, డైరెక్టర్ టి.రమేష్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యుల బృందం పాల్గొన్నారు. రమేష్ మాట్లాడుతూ.. కృష్ణుడి లీలల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో చిన్నారులు

అన్నదాన కార్యక్రమానికి రూ.2లక్షలు విరాళం

ఏపిజిబి కార్యాలయ అధికారులకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి సన్మాస్తున్న సి. రవీంద్రరాజు

నల్లచెరువు, ఆగష్టు 24, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి శ్రావణమాసం ఉత్సవాలలో భాగంగా మూడవ శనివారం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన భక్తలకు ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఏపిజిబి కదిరి ప్రాంతీయ కార్యాలయం తరుపున ఏపిజిబి సిబ్బంది, విశ్రాంత సిబ్బంది మరియు శ్రేయోభిలాషుల సహకారంతో రూ. 2లక్షల రూపాయలు విరాళం ప్రకటించినట్లు నల్లచెరువు ఏపిజిబి సీనియర్ మేనేజర్ ప్రభావతి తెలిపారు. స్వామివారి దర్శనానికి ఉపవాసంగా వచ్చు భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏపిజిబి సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు స్వామివారి సేవలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ సి.రవీంద్రరాజు, ఏపిజిబి కార్యాలయ అధికారులకు దుశ్శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏపిజిబి రీజినల్ మేనేజర్ టి.రమేష్, రిటైర్డ్ రీజినల్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సీనియర్ మేనేజర్ నిత్యకుమార్, కదిరి ఎంజిరోడ్డు చలపతి మరియు గోవిందు నల్లచెరువు బ్రాంచ్ సీనియర్ మేనేజర్‌లుపాల్గొన్నారు.

సరస్వతి విద్యా మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరస్పాండెంట్ నరేష్

తనకల్లు, ఆగష్టు 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సరస్వతి విద్యా మందిరంలో చైర్మెన్ సనత్‌కుమార్, కరస్పాండెంట్ పిజి నరేష్‌లు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ సరస్వతీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థులందరూ శ్రీకృష్ణ గోపికల వేషధారణలో ఆటలు పాటలు, కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం చైర్మెన్ సనత్ కుమార్, కరస్పాండెంట్ పిజి నరేష్ శ్రీకష్ణుని గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాయ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారినా... పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం బోర్డులో పేరు మారలేదు

నంబులపూలకుంట, ఆగష్టు 24, ప్రభాతవార్త:

ప్రభుత్వం మారింది కానీ ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథ కం బోర్డులో పేరు మార్చలేదు. నూతన ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే ప్రభుత్వ పాఠశాలలో విధ్యా ర్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు మార్చడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు నిర్లక్ష్యం చేస్తూ నంబులపూలకుంట మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ బోర్డులో గత ప్రభుత్వానికి సంబంధించిన జగనన్న గోరుముద్ద పథకం పేరును చెరపకుండా అలాగే ఉంచడం జరిగింది. ప్రభుత్వం మారినా, పథకాలు మారినా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిసిన కూడా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న సంబం ధిత అధికారులు గమనించాలి. ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి మధ్యాహ్న భోజన పథకం మెనూ బోర్డులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరును మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది.

స్వామివారిని దర్శించుకున్న మేజర్ పంఛాయతీ సర్పంచ్ కుటుంబ సభ్యులు

స్వామివారిని దర్శించుకుంటున్న సర్పంచ్ పంఛరత్నమ్మ, కుటుంబ సభ్యులు

నల్లచెరువు, ఆగష్టు 24, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా నల్లచెరువు మేజర్ పంఛాయతీ సర్పంచ్ పంఛరతమ్న, కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. మేజర పంఛాయతీ సర్పంచ్ పంఛరత్నమ, కుటుంబ సభ్యులను ఆలయ ఈఓ సి. రవీంద్రరాజు, ఆలయ అర్చకులు సగౌరవంగా ఆహ్వానించి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేసి దుశ్శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.

మినర్వా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

స్థానిక అశోక్‌నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బాల కృష్ణులు, బాలగోపికలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. శ్రీకృష్ణ లీలలను ప్రదర్శించిన నాటిక విద్యార్థులను ఎ ంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను శ్రీకృష్ణ తత్వాన్ని బోధించి దాన్ని మన ఉన్నతికి ఎలా అన్వయించుకోవాలి వివరించారు. ఆ తర్వాత బాలకృష్ణ లందరూ ఉట్టి కొట్టారు చివరగా విద్యార్థులందరికీ అటుకులు మిఠాయిల పంపకంతో ఈ కార్యక్రమం ముగించారు.

04ATP13_04ATP13.qxd 24-08-2024 PM 10:30 Page 1

అధిక వర్షపాతం వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్

గోళ్ల గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ నారాయణశర్మ

కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండలంలోని గోళ్లగ్రామంలో శనివారం అధిక వర్షపాతంవల్ల చంద్రశేఖర్ అనేరైతుకు చెందిన 5ఎక రాలలో సాగుచేసినటమోటా మరియు కర్బూజా పంటలు పూర్తిగా నష్టపోగా, నష్టపోయిన పంటలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో పంట నష్టం వివరాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షపాతం వల్ల నష్టపోయిన పంటలకు సంబంధించి ప్రభు త్వ నిబంధనల మేరకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ప్రాథమిక నష్టం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, ఏడీఏ యల్లప్ప, తహసీల్దార్ బాస్కర్, ఏఓ జగదీష్ పాల్గొన్నారు.

పంచాయితీల అభివృద్ధిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక దృష్టి

- అర్బన్‌కి ఢీటుగా పంచాయితీల్ని మారుస్తాం..
- ఇప్పటికే నాలుగు పంచాయితీలకు రూ.2.90 కోట్లు విడుదల
- వచ్చే నెల నుంచి పనులు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల అభివృద్ధికి మొదటి నుంచి ఒక కార్యాచరణతో ఉన్నామన్నారు. నాలుగు పంచాయితీల్లో సిసి రోడ్లు, ఇతర వాటికి నిధులు కావాలని గతంలోనే పంచాయితీ రాజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అందుకే ఇప్పుడు ఎన్ఆర్ఈజిఎస్ కింద నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. ఇందులో అనంతపురం రూరల్ గ్రామ పంచాయితీకి కోటి రూపాయలు, రుద్రంపేట గ్రామ పంచాయితీ 70 లక్షలు,రాజీవ్ గాంధీ గ్రామ పంచాయితీలకు 70లోలు, నారాయణపురం గ్రామ పంచాయితీకి 50 లక్షల చొప్పున, మొత్తం నియోజకవర్గానికి 2.90 కోట్లరూపాయలు నిధులు విడుదలయ్యాయన్నారు. ఈ నిధులన్నీ సక్రమంగా వినియోగించుకునేలా చూస్తామన్నారు. ముఖ్యంగా పనులు నాణ్యతగా ఉండేలా చొరవ తీసుకుంటామన్నారు. వచ్చే నెల నుంచి పనులు ప్రారంభమవుతాయని స్థానికంగా ఉన్న ప్రజలు, నాయకుల సలహాలు కూడా తీసుకుంటామన్నారు. అయితే పనులు చేపట్టిన తరువాత నిర్ణీత గడువులోగానే పూర్తి కావాలన్నారు. నగరంలో కలసిపోయి ఉన్న ఈ పంచాయితీల్ని నగరానికి ఢీటుగా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

గుత్తి చెరువుకు హంద్రీనీవా జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ఎమ్మెల్యే జయరాం నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్దేశించిన లక్ష్యంలోపే కేవలం 70 రోజుల్లో గుత్తి చెరువుకు ప్రజల సౌకర్యార్థం హంద్రీనీవాజలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. వైటి చెరువు సమీపంలో వున్న తూము వద్ద శనివారం ఆయన గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణలతో కలిసి హంద్రీనీవాజలాలకు ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం గుత్తి చెరువుకు వెళ్లే తూములను ఆయన ప్రారంభించారు. వారం రోజుల వ్యవధిలో చెరువును పూర్తిస్థాయిలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు. తద్వారా భూగర్భజలాలు పెంపొంది పట్టణంలో తాగునీటి కొరత నివారించేందుకు ఆస్కారం వుంటుందన్నారు. బోర్లలో నీటిమట్టం పెరిగే అవకాశం వుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కేశవనాయుడు, మండల కన్వీనర్ బద్రివలి, మాజీ పట్టణాధ్యక్షులు కోనంకి కృష్ణ, నాయకులు ఎంకె చౌదరి, జక్కలచెరువు ప్రతాప్, చికెన్ శీనా, న్యాయవాది సోమశేఖర్, శివుడు, మస్తానప్ప, శ్రీనివాసచౌదరి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నెటవర్క్ సమస్యతో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు సతమతం..!

- ఆగస్టు 15 నుండి ప్రారంభమవుతాయన్న 4జీ సేవల ఊసేలేదు
- పల్లెలతోపాటు పట్టణంలోనూ అధికంగా నెట్‌వర్క్ సమస్య
- 3జీ స్పీడ్ ఇంటర్‌నెట్ సేవలు కూడా విసుగెత్తిస్తున్న దైన్యం
- ప్రభుత్వ రంగ సంస్థను నిర్లక్ష్యం చేస్తున్నారంటున్న వినియోగదారులు



ఉరవకొండలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం

ఉరవకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) వినియోగదారులు ఉరవకొండ ప్రాంతంలో నెట్‌వర్క్ సమస్యతో సతమతమవుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుండి దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభమవుతాయని విస్తృతంగా ప్రచారం జరుగడం, ప్రైవేటు రంగ కంపెనీలు తమ టారిఫ్ ధరలను ఉన్నఫలంగా భారీగా పెంచిన క్రమంలో వందలు, వేలాది మంది మోబైల్ ఫోన్ వినియోగదారులు కొత్తగా, పోర్టబిలిటీ ద్వారా ఇటీవల బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్లుగా చేరారు. అయితే సంస్థ ప్రజల నమ్మకాన్ని చురగొనలేకపోగా నెట్‌వర్క్ కవరేజీ అధ్వాన్నంగా మారడం, 3జీ ఇంటర్‌నెట్ స్పీడ్ సైతం గణనీయంగా తగ్గిపోవడంతో వినియోగదారులు విసుగెత్తిపోతున్నారు. ఉన్నఫలంగా నెట్‌వర్క్ ఎగిరిపోవడం, ఇంటర్‌నెట్ రాకుండా పోవడం, మోబైల్ ఆఫ్ చేసి తిరిగి ఆన్ చేస్తే తప్ప నెట్‌వర్క్ సిగ్నల్స్ చూపకపోవడం లాంటి సమస్యల ఇటీవలి కాలంలో అధికమయ్యాయి. ఇతర ప్రైవేటు రంగ సంస్థల ప్రస్తుతం 5జీ సేవలు అందిస్తుండగా బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం ఇస్తున్న 3జీ సేవలు సక్రమంగా అందించక, ప్రారంభిస్తామన్న 4జీ సేవలు ప్రారంభించక వినియోగదారులను తీవ్ర అసహనానికి గురి చేస్తోంది. ప్రైవేటు రంగ సంస్థల ఇంటర్‌నెట్ టారిఫ్ రేట్లతో పోల్చితే బీఎస్ఎన్ఎల్ టారిఫ్ రేట్లు తక్కువ కావడంతో బీఎస్ఎన్ఎల్‌కు మారామని ఇప్పుడు చూస్తే నెట్‌వర్క్, ఇంటర్‌నెట్ సరిగ్గా రాక చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. ఉరవకొండ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో 4జీ సేవలు ప్రారంభించడానికి అవసరమైన సామాగ్రి సిద్ధంగా ఉందని తెలుస్తుండగా సేవలు ప్రారంభించడానికి ఎందుకు ఆలస్యం అవుతోందో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే పరిస్థితి మరికొంత కాలం కొనసాగితే ప్రభుత్వ రంగ సంస్థపై నమ్మకంతో బీఎస్ఎన్ఎల్‌కు మారిన మోబైల్ ఫోన్ వినియోగదారులు మళ్లీ ఇతర నెట్‌వర్క్‌లకు మారే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేటు నెట్‌వర్క్‌లతో సమానంగా సేవలను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

స్వామివారి చిత్రపటాన్ని హై కోర్టు జడ్జికి అందజేస్తున్న ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి

కదిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సుజాత శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. న్యాయమూర్తికి ఆలయ సిబ్బంది ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తూర్పు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి, అ మ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, శేష వస్త్రములతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, డిఎస్పీ శ్రీలత, స్థానిక న్యాయమూర్తులు పాల్గొన్నారు.

శిల్పారామాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

శిల్పారామాన్ని సందర్శిస్తున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి తదితరులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని శిల్పారామాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి టిడిపి శ్రేణులతో కలిసి సందర్శించారు. అనంతరం శిల్పారామం దగ్గరలోని చెక్ డ్యాను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. చెక్ డాం కట్టడంపై పెరిగిన కంప చెట్లను తొలగించాలని అధికారులను కోరారు. ప్రజల సౌకర్యార్థం శిల్పారామాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దడానికి తగిన ప్రణాళికలను తయారు చేయాలని అధికారులను కోరారు. శిల్పారామానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి డాక్టర్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.పిఎం లక్ష్మి ప్రసాద్, టిడిపి మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కంటెంట్‌యాప్‌కు ఉత్తమ సేవలకు అవార్డు

ప్రశంసా పత్రాలను అందజేస్తునన ఎమ్మెల్యే సునీత

రామగిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త

రాప్తాడు నియో జకవర్గం నుంచి టిడిపి యాప్ కంటెంట్‌ను షేర్ చేయడంలో ఉత్తమ స్థానంలో నిలిచిన నాయకులకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి పంపబడిన ప్రశంసాపత్రాలను రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీత చేతులు మీదుగా అందించారు.

శేఖరుని చొరవతో..రెడ్ క్రాస్ సొసైటీకి 4.50 ఎకరాల భూమి

-హైవేలో ప్రభుత్వ భూమి కేటాయింపు..సరిహద్దులు సైతం నిర్ధారించిన అధికారులు-రెవెన్యూ అధికారులతో పాటు భూమిని పరిశీలించిన బిజెపి జిల్లా, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

భూమిని పరిశీలిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఎట్టకేలకు రెడ్‌క్రాస్ సొసైటీ పేరుతో పేదల కోసం ఒక ఆసుపత్రిని నిర్మించాలన్న లక్ష్యంగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అభ్యర్థన మేరకు జిల్లా

అధికారులతో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ శేఖర్

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం. దీంతో బిజెపి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కల సాకారంగా అధికారులు తీసుకుంటున్న చొరవను బట్టి తెలుస్తోంది. ఇందుకు నిదర్శనమే గోరంట్ల మండలం పాలసముద్రం జాతీయ రహదారికి దగ్గరగా వున్న సర్వే నెంబర్ 130లో గల భూమిని జాతీయ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్, సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్‌కి సత్యసాయి జిల్లా కలెక్టర్, ఆర్డీఓ భాగ్యరేఖ ఆదేశాల మేరకు గోరంట్ల మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్ రెడ్డిశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి విచ్చేసి కేటాయించినున్న భూమిని వాటి హద్దులు చూపించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ జిఎం శేఖర్ మాట్లాడుతూ కోరిన వెంటనే మాకు ఎంతగానో సహకరించిన ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సంస్థకు మా సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చి సంస్థకు స్థలం కేటాయించిన జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీఓ భాగ్యరేఖ, రెవెన్యూ సిబ్బందికి సంస్థ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, వడిగేపల్లి సర్పంచు నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సమస్య పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు - ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలను చేపట్టాలని ఎమ్మెల్యే రాజు తెలిపారు. శనివారం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. సమస్య వచ్చినప్పుడు స్పందించడం క ఆదని సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో శ్రీరామరెడ్డి డ్రింకింగ్ పైప్‌లైన్ లీకేజ్, తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీలు సరి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే మంగళవారం, బుధవారం రోజుల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు అందరూ కలిసి లీకేజ్ ఉన్న పైప్‌లైన్లను పరిశీలించి మరమ్మత్తులను చేపట్టాలన్నారు. గ్రామ పంచాయితీలలో ఎంపిఇఓలు తదితర అధికారులను నాయకులను సమన్వయం చేసుకుంటూ నిధులను సమకూర్చుకొని సమస్యలను పరిష్కరించానలి ఆయన సూచించారు. నియోజకవర్గ పరిధిలోని కొంకల్లు, ఎం.రాయపురం గ్రామాల్లో కొన్ని కారణాల నిత్య కొందరు మృతి చెందారని, అయితే పూర్తిస్థాయిలో డయేరియా వల్ల కాదని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధ జలాలను అందించేందుకు ఇంటింటికి కుళాయి కలెక్షన్లను అందివ్వాలని ఆయన సూచించారు. కొంకల్లు, ఎం.రాయపురం గ్రామాల్లో వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి వ్యాధులు మరింత ప్రబలకుండా అరికట్టడంలో అధికారులు సఫలీకృతమయ్యారన్నారు. ఎస్ఈఈ డబ్ల్యూ ఎస్.మల్లికార్జున మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 3.60 లక్షల గృహాలకు తాగునీటి కొళాయిలు మంజూరు అయ్యాయని దీనికి అదనంగా మరో లక్ష కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలో మడకశిర మండలం ఆర్.అనంతపురం గుడిబండ మండల కేంద్రంలో ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి కలెక్షన్లను ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ మంజువాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మనునాయక్, ఎంపిడిఓలు సోనీబాయి, ప్రసాద్, రామారావు, భాస్కర్, డాక్టర్లు, మాధుర్య, శాంతి సౌందర్య, నరేష్ ఆర్‌డబ్ల్యూఎస్ ఐదు మండలాల ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:

అధికారులు, విమాశ్రయ సిబ్బంది సమన్వయంతో స్థానిక శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు మెరుగైన భద్రత కల్పిద్దామని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన విమానాశ్రయంలో ఏయిర్‌పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ భద్రత ఏర్పాట్లపై సమీక్షిస్తూ అధికారులకుపలు సూచనలు చేశారు. భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహనకల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు వినాశ్రయంనిర్వహకులకు పరస్పర సహకారం ఉండాలని, సమాచార బదిలీతోసమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలన్నారు. అనంతరం విమానాశ్రయ సిబ్బంది ప్రదర్శించిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరరాఘవ గ్రైప్‌కమాండ్, విమానాశ్రయం డైరెక్టర్ సాయినాథ్ రెడ్డి, అడ్మిన్ లక్ష్మినారాయణ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఎస్‌పిలు విజయ్‌కుమార్, ఫైర్‌సేఫ్టీ అధికారి హేమాద్రి రెడ్డి, వి.కె.కద్దం, నరసింహ యాదవ్, తహశీల్దార్ అనుపమ తదితర అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అధికారులంతా అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజలు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు వంశపారపర్యంగా వచ్చే భూ సమస్యలపై అవగాహన కలిగి వుండాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెకర్ శివ్‌నారాయణ్‌శర్మ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెర్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లతో సమస్యలపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ వంశపారంపర్యంగా వచ్చు భూములను ఏవిధంగా చేయాలని, మన ప్రభుత్వం సంబంధించిన చట్టపరమైన అంశాలకు లోబడి చేసేవిధంగా చూడాలన్నారు. ఇలాంటి వర్క్‌షాపులు వంశపారంపర్యంగా వచ్చు భూ సమస్యలపై అవగాహన కలిగి వుండేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ వర్క్‌షాపులో రిటైర్డ్ తహశీల్దార్ విజయరాఘవరావు భూ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి. రామకృష్ణారెడ్డి, ఎఒ మారుతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

జీవిత ఖైదీ మహేష్‌రెడ్డి అనారోగ్యంతో మృతి

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

పెద్దవడుగూరు వైసీపీ నేత, జీవిత ఖైదీ చిన్నవడుగూరు ఉమా మహేందర్‌రెడ్డి (53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఒక కేసులో శిక్ష అనుభవిస్తూ కడప జైల్లో కొద్ది కాలంగా ఉ న్నారు. శనివారం అస్వస్థతకు గురి కావడంతో కడప జైలు సిబ్బంది తిరుపతి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ఉమా మహేశ్వరరెడ్డి చనిపోయినట్లు తెలిసింది. దీంతో ఉమామహేశ్వరరెడ్డి మృతదేహాన్ని పెద్దవడుగూరు మండలంలోని చిన్న ఒడుగూరు గ్రామానికి తరలించారు. ఉమామహేశ్వరరెడ్డి చాలా కాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. టిడిపి జిల్లా నేతలు దివంగత పరిటాల రవీంద్ర, ప్రస్తుత హిందూపురం ఎంపి బికె.పార్థసారథి లాంటి నేతలతో మంచి సంబంధాలు కొనసాగించారు. టిడిపి హయాంలో ఉమా మహేశ్వర్‌రెడ్డి తుంగభద్ర నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పనిచేయగా ఆయన సతీమణి అప్పట్లో పెద్దవడుగూరు జడ్పిటిసిగా పని చేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కొనసాగారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి నుంచి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కె.పెద్దారెడ్డి విజయం కోసం పని చేశారు. చిన్నవడుగూరు గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డి వివిధ పార్టీలలో రాజకీయ నాయకునిగా వెలగొంది శనివారం హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. జేసి దివాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడైన లాయర్ ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. గత కొంత కాలంగా మొదట అనంతపురం జైల్లోనూ, ఆ తర్వాత కడప జిల్లాను శిక్ష అనుభవించారు. మహేష్‌రెడ్డి మృతి పట్ల వివిధ పారీలకి చెందిన నేతలు సంతాపం ప్రకటించారు.

అనారోగ్యంతో మృతి చెందిన జీవత ఖైదు మహేష్‌రెడ్డి